289) ఆనందభైరవి

ప॥ యెడమాట లాడించే నెందాకాను। వుడివోని మచ్చికతో నున్నదాన ననవే॥

చ॥ తానేగతి యనేదాన దయ గోరుకున్న దాన। వీనుల దనకతలే వింటా నున్నదాన।
మానరాని పొందుదన మానాపతి దానను। నానావిధముల విన్నపమిదే యనవే॥

చ॥ మొక్కు తానే వున్నదాన మోహించి యున్నదాన। చెక్కుచేత దన రూపు చింతించేదాన।
యిక్కువనే వున్నదాన యెదురు చూచేదానను। మిక్కిలి యాసతోడ నమ్మి యున్నదాన ననవే॥

చ॥ తగుల మిగులదాన తమకించి యున్నదాన। మగటిమితో దన మన్నన దాన।
బిగినింతలో దావచ్చి శ్రీవేంకటేశుడు గూడె। జగములో దనకునే జనవరి ననవే॥